క్లుప్తంగా

కానిస్టేబుల్ మృతికి సంతాపం



కానిస్టేబుల్ సత్యనారాయణదొరకు అధికార లాంఛనాలతో అంత్యక్రియలు

రాజవొమ్మంగి: స్థానిక కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న కుంజం సత్యనారాయణ దొర (50) కాకినాడ జీజీహెచ్‌లో చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి మృతి చెందారు. ఇటీవల జరిగిన ప్రమాదంలో ఆయన తుంటి ఎముక విరిగిందని, కాకినాడ జీజీహెచ్‌కు తరలించగా సుగర్, కిడ్నీ సమస్యలు ఉండడంతో ఆపరేషన్‌కు ఆయన శరీరం సహకరించలేదని మృతుడి సోదరుడు అప్పారావు చెప్పారు. అధికారిక లాంఛనాలతో శనివారం సత్యనారాయణ దొరకు అంత్యక్రియలు జరిగాయి. సీఐ బాజీ లాల్, ఎస్‌ఐలు షరీఫ్, నరేంద్ర ప్రసాద్ తదితరులు మృతుడి కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పారు.

వైఎస్సార్‌సీపీ నేతల పరామర్శ



గాసిరావును పరామర్శిస్తున్న జెడ్పీటీసీ మత్స్యలింగం, నేతలు

ముంచంగిపుట్టు: మండలంలోని కించాయిపుట్టు పంచాయతీ మినుములపుట్టు గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత, మాజీ ఎంపీటీసీ సభ్యుడు కిముడు గాసిరావు అనారోగ్యంతో బాధపడుతున్నారు. విషయం తెలుసుకున్న హుకుంపేట జెడ్పీటీసీ సభ్యుడు రేగం మత్స్యలింగం, నాయకులు మినుములపుట్టు వెళ్లి గాసిరావును పరామర్శించి, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

108లో ప్రసవం



శిశువును కుటుంబీకులకు అందజేస్తున్న సిబ్బంది

రంపచోడవరం: మారేడుమిల్లి మండలం పందిరి మామిడి కోట గ్రామానికి చెందిన గర్భిణి కొండ్ల శ్రీదేవిని పీహెచ్‌సీ నుంచి 108లో రంపచోడవరం తీసుకెళ్తుండగా మార్గం మధ్యలోని సున్నంపాడు గ్రామం దగ్గర పురిటి నొప్పులు ఎక్కువ కావడంతో ఈఎంటీ మల్లి, పైలెట్ సతీష్‌కుమార్‌లు శ్రీదేవికి పురుడు పోశారు. మగ బిడ్డకు జన్మనిచ్చింది. రంపచోడవరం ఏరియా ఆసుపత్రికి తరలించారు. 108 సిబ్బందికి గర్భిణి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

ఉత్తమ ఎస్‌ఐ అవార్డుకు ప్రసాద్ ఎంపిక



వెలుగుల ప్రసాద్

రాజవొమ్మంగి: స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్‌లో ఎస్‌ఐగా పనిచేస్తున్న దూసరపాము గ్రామానికి చెందిన వెలుగుల ప్రసాద్ ఉత్తమ సేవా పథకానికి ఎంపికైనట్లు కుటుంబీకులు తెలిపారు. ఆయన గన్నవరం (విజయవాడ) ఎయిర్ పోర్టులో స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ సబ్ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్నారు. అవార్డుల ప్రదానం జాబితాలో ఈ ఏడాది ప్రసాద్ పేరు ఉండడంతో ఆయన తండ్రి భూషణం తదితరులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

పారిశుధ్య సమస్య లేకుండా చర్యలు



మాట్లాడుతున్న డీఎల్‌పీవో కొండలరావు

చింతపల్లి రూరల్: మండల కేంద్రంలో ఈ నెల 17 నుంచి 20వ తేదీ వరకు జరిగే ముత్యాలమ్మ జాతరలో పారిశుధ్య సమస్య తలెత్తకుండా సిబ్బంది తగిన చర్యలు తీసుకోవాలని డీఎల్‌పీవో పీఎస్ కుమార్ అన్నారు. పంచాయతీ కార్యదర్శులు, వివిధ శాఖల అధికారులతో శనివారం సమావేశం నిర్వహించారు. జాతరలో పారిశుధ్య సమస్య తలెత్తకుండా ప్రధాన కూడళ్ల వద్ద తాత్కాలికంగా డస్ట్‌బిన్‌లు ఏర్పాటు చేయాలన్నారు. పారిశుద్ధ్యం విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. డీపీవో కొండలరావు, ఎంపీపీ అనూషాదేవి, జెడ్పీటీసీ బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

గడప గడపకు సంక్షేమం



కంద్రుంలో కరపత్రాలు అందిస్తున్న పంచాయతీ కన్వీనర్లు,గృహసారథులు



గుడమాలిపుట్టులో బ్రోచర్లు అందిస్తున్న మండల పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్, నేతలు



గూడలో కరపత్రాలు అందజేస్తున్న నాయకులు



టేకులబోరులో ఇంటింటా ప్రచారం చేస్తున్న నాయకులు



గోగుబాకలో గ్రామంలో స్టిక్కర్లు అందజేస్తున్న నేతలు

జి.మాడుగుల: జిల్లా వ్యాప్తంగా జగనన్నతోనే మా భవిష్యత్తు... మా నమ్మకమే జగన్ కార్యక్రమం జోరుగా సాగుతోంది. గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుతీరును అడిగి తెలుసుకుంటున్నారు. కార్యక్రమానికి సంబంధించిన స్టిక్కర్లను ఇంటి గోడలపై అతికిస్తున్నారు. మండలంలోని సొలభం పంచాయతీ కుడ్డంగి గ్రామంలో శనివారం జరిగిన కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షురాలు, జెడ్పీటీసీ డాక్టర్ మత్స్యరాస వెంకటలక్ష్మి పర్యటించారు. ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ పాలనపై ప్రజల అభిప్రాయాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో గడప గడపకు సంక్షేమం అమలవుతుండడంతో ప్రతీ ఇంటా ముఖ్యమంత్రి జగన్ నినాదనే వినిపిస్తోందన్నారు. మండల వ్యాప్తంగా జరిగిన కార్యక్రమంలో సర్పంచ్‌లు హనుమంతరావు, రాంబాబు, మండల పార్టీ అధ్యక్షుడు మత్స్యకొండం నాయుడు, నాయకులు శ్రీను, సోంబాబు, వెంకట గంగరాజు, చిరంజీవినాయుడు తదితరులు పాల్గొన్నారు.

పాడేరు: డుంబ్రిగుడ మండలం కంద్రుం పంచాయతీ కొరంజిగుడ, స్వర్ణయిగుడ గ్రామాల్లో జరిగిన కార్యక్రమంలో పార్టీ కార్యదర్శి వినోద్‌కుమార్ ,రాజకుమార్, వెన్నెల, నిరోషా, రఘునాథ్ తదితరులు పాల్గొన్నారు.

హుకుంపేట: మండలంలో జరిగిన కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కొండబాబు, సర్పంచ్ బొంజుబాబు, రమేష్, సాంభ, బేసు, ఎంపిటీసీలు నాగరాజు, నాగలక్ష్మి, నాయకులు రవిప్రసాద్, రాంబాబు, వెంకట్, కోటిబాబు తదితరులు పాల్గొన్నారు.

ముంచంగిపుట్టు:మండలంలో జరిగిన కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పాంగి మల్లికార్జున్, సర్పంచ్ బాబురావు, నేతలు పులిరాజు,మాణిక్యం ,ఆనంద్,కృష్ణ తదితరుల పాల్గొన్నారు.

కొయ్యూరు: మండలంలో జరిగిన కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు జల్లి బాబులు, మండల ఉపాధ్యక్షులు వెంకటరమణ, నేతలు అచ్చిరాజు, కొండబాబు, పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జి గజ్జయ్యదొర పాల్గొన్నారు.

చింతూరు: ఏజీకొడేరులో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ అగరం సుబ్బలక్ష్మి, కన్వీనర్లు, గృహ సారథులు పాల్గొన్నారు.

ఎటపాక: నెల్లిపాక సచివాలయం పరిధిలో జరిగిన కార్యక్రమంలో ఎంపీటీసీ బూరం అంజలి, కన్వీనర్ ప్రశాంత్, నేతలు నాగేశ్వరరావు, వెంకన్న, ప్రభాకర్, వెంకట్ తదితరులున్నారు.

గంగవరం: మండలంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ పల్లాల కృష్ణారెడ్డి , వైస్ ఎంపీపీ కుంజం గంగాదేవి, నేతలు కృష్ణకుమారి, శ్రీనుదొర తదితరులు పాల్గొన్నారు.

కూనవరం: మండల వ్యాప్తంగా జరిగిన వేడుకలో జేసీఎస్ ఇన్‌చార్జి మరియాదాస్, ఎంపీటీసీ కొమ్మాని అనంత లక్ష్మి, సర్పంచ్ పార్వతి, నేతలు సునీత, మోహన్‌రావు, సాయి, రమేష్, వెంకట్రావు, వీర్రాజు, ఎలిపె రమేష్, వీరబాబు, లక్ష్మి, సత్తిపండు, నర్సింహారావు, శ్రీను, సచివాలయం కన్వీనర్లు, గృహసారధులు తదితరులు పాల్గొన్నారు.

మోతుగూడెం: మోతుగూడెంలో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ సీత, వార్డు సభ్యులు కోడా పార్వతి, గృహసారథి యేసు పాల్గున్నారు.



ఏజీ కొడేరులోని కరపత్రాలు పంపిణీ చేస్తున్న నాయకులు



ఆముదాలబందలో బ్రోచర్ అందిస్తున్న ఎంపీపీ కృష్ణారెడ్డి, వైస్ ఎంపీపీ గంగాదేవి



మోతుగూడెంలో స్టిక్కర్లు పంపిణీ చేస్తున్న నాయకులు



కుడ్డంగిలో కరపత్రాలు పంపిణీ చేస్తున్న జెడ్పీటీసీ డాక్టర్ వెంకటలక్ష్మి



బి.కొత్తూరులో బ్రోచర్‌ను ఇస్తున్న వైస్ ఎంపీపీ,నేతలు

క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



టోర్నీని ప్రారంభిస్తున్న సీఐ సత్యనారాయణ, ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షుడు వరహాలరాజు

జి.మాడుగుల: శ్రీ మత్స్యమాడుగులమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలను పురస్కరించుకొని ఉత్సవ కమిటీ ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నమెంట్‌ను శనివారం సీఐ సత్యనారాయణ, ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షుడు మత్స్యరాస వరహాలరాజు, ఎస్‌ఐ శ్రీనివాస్ ప్రారంభించారు. వారు మాట్లాడుతూ మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతగానో దోహదపడుతాయని, యువత చదువుతో పాటు క్రీడల పట్ల దృష్టి సారించాలన్నారు. పోటీల్లో ప్రథమ, ద్వితీయ విజేత టీమ్‌లకు నగదు బహుమతి, షీల్డులను అందజేస్తామన్నారు. సర్పంచ్ కిముడు రాంబాబు, వైఎస్సార్‌టీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి మత్స్యరాస మత్స్యరాజు, ఉత్సవకమిటీ నాయకులు రామరాజు, భగవాన్ రాజు, నాగబ్బాయి, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు రామకృష్ణంరాజు, కార్యదర్శి వరప్రసాద్(కెవీ),క్రికెట్ నిర్వాహకులు నాగరాజు, గోపాలరాజు, చిన్నరాజు, పురుషోత్తంరాజు, చందు తదితరలు పాల్గొన్నారు.

సోలార్ వీధిలైట్లు ప్రారంభం



వీధిలైట్లను ప్రారంభిస్తున్న సర్పంచ్ రాంబాబు, మండల పార్టీ అధ్యక్షుడు మత్స్యకొండంనాయుడు

జి.మాడుగుల: నుర్మతి రోడ్డు జంక్షన్, స్థానిక మూడు రోడ్ల జంక్షన్, కొత్తపల్లి జలపాతం వద్ద అరకు ఎంపీ గొడ్డేటి మాధవి నిధులతో ఏర్పాటు చేసిన సోలార్ వీధిలైట్లను శనివారం సర్పంచ్ కిముడు రాంబాబు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు, పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జి నుర్మని మత్స్యకొండంనాయుడు ప్రారంభించారు. ఎంపీటీసీ సన్యాసిదొర. కన్వీనర్‌లు సూర్యప్రకాష్ నాయుడు, రమణ, బాబూరావు పాల్గొన్నారు.

రైతులు సలహాలు పాటించాలి



మాట్లాడుతున్న ఎంపీపీ అనూషాదేవి

చింతపల్లి: రైతులు వ్యవసాయ అధికారుల సూచనలు, సలహాలకు అనుగుణంగా సాగు చేపడితే మంచి దిగుబడులు సాధించవచ్చని ఎంపీపీ కోరాబు అనూషాదేవి అన్నారు. స్థానిక రైతు భరోసా కేంద్రంలో మండల స్థాయి వ్యవసాయ సలహా మండలి సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం వ్యవసాయ రంగానికి పెద్దపీట వేస్తున్న నేపథ్యంలో రైతు భరోసా కేంద్రాల ద్వారా ఎరువులు, విత్తనాలు పంపిణీ చేస్తోందన్నారు. వ్యవసాయ అధికారి కన్నబాబు మాట్లాడుతూ పీఎం కిసాన్, రైతు భరోసా కోసం ఆధార్ కేంద్రాలకు వెళ్లి అప్‌డేట్ చేయించుకోవాలని ఆయన సూచించారు.హెచ్‌వో బాలకృష్ణ పాల్గొన్నారు.

ఆకట్టుకున్న మాక్‌డ్రిల్



పాడేరులో ఫైర్ సిబ్బంది విన్యాసం



రంపచోడవరంలో అవగాహన కల్పిస్తున్న సిబ్బంది

సాక్షి,పాడేరు: అగ్నిమాపక వారోత్సవాల్లో రెండవ రోజు పలు కార్యక్రమాలు చేపట్టారు.పాడేరు పట్టణంలోని పీఎంఆర్‌సీ జంక్షన్, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సెంటర్‌లో సిబ్బంది మాక్‌డ్రిల్ (విన్యాసాలు) చేపట్టారు.అగ్ని ప్రమాదాల సమయంలో మంటలను ఆర్పే విన్యాసాలు ప్రజలను ఆకట్టుకున్నాయి. అలాగే ఆర్టీసీ కాంప్లెక్స్‌లో ప్రయాణికులకు అగ్నిమాపక వారోత్సవాలపై అవగాహన కల్పించారు. అగ్నిమాపక అధికారి కె.పి.నాయుడు, సిబ్బంది లక్ష్మణరావు, సత్యనారాయణ, శ్రీను పాల్గొన్నారు.

రంపచోడవరం: అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా మండల కేంద్రంలో శనివారం జరిగిన కార్యక్రమంలో అగ్నిమాపక అధికారి పి.శ్రీనివాస్ అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన కల్పించారు. అనంతరం సిబ్బంది మాక్‌డ్రిల్ నిర్వహించారు.

పోడు వ్యవసాయానికి స్వస్తి పలకండి

చింతపల్లి డీఎఫ్‌వో సూర్యనారాయణ పడాల్ సూచన



రోడ్డు సర్వేను పరిశీలిస్తున్న డీఎఫ్‌వో సూర్యనారాయణపడాల్

కొయ్యూరు: గిరిజనులు పోడు వ్యవసాయానికి దూరంగా ఉండాలని చింతపల్లి డీఎఫ్‌వో సూర్యనారాయణ పడాల్ సూచించారు.శనివారం ఆయన బూదరాళ్ల పంచాయతీలో నల్లబిల్లి, కన్నవరం, కునుకూరు ప్రాంతాల్లో అటవీ ప్రాంతాన్ని పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ పోడు పేరిట అడవిని నరికి తగలుపెట్టడం వల్ల అడవి అంతరించి పోవడమే కాకుండా పర్యావరణంపై తీవ్ర ప్రభావం చూపుతోందన్నారు. కునుకూరు నుంచి నల్లబిల్లి వరకు దాదాపుగా ఆరు కిలోమీటర్ల రోడ్డు నిర్మాణానికి రూ.3.1కోట్లు నిధులు మంజూరయ్యాయని, ఈ పనులకు గాను అటవీశాఖ నుంచి అనుమతులు ఇచ్చేందుకు పరిశీలన చేస్తున్నామని చెప్పారు. అడవి అంతరించిపోతే ఎదురయ్యే సమస్యలను ఆయన వివరించారు. పెదవలస రేంజర్ జగదీష్, కొయ్యూరు ఎస్ఏస్‌వో సింహాద్రి పాల్గొన్నారు. ఇలావుండగా అటవీశాఖ నుంచి అనుమతులు రాగానే రోడ్డు పనులు ప్రారంభిస్తామని చింతపల్లి పీఆర్ ప్రాజెక్ట్ డీఈ ఈశ్వరరావు తెలిపారు.

90 కిలోల గంజాయితో ముగ్గురు అరెస్ట్



గంజాయితో పట్టుబడిన కారు, నిందితులతో పోలీసులు

సాక్షి, పాడేరు : ఒడిశా నుంచి అక్రమంగా కారులో తరలిస్తున్న 90 కిలోల గంజాయిని శనివారం పట్టుకున్నామని ఎస్‌ఐ రంజిత్‌కుమార్ తెలిపారు. చింతలవీధి జంక్షన్‌లో తనిఖీలు నిర్వహించగా గంజాయి రవాణా వ్యవహారం వెలుగు చూసిందన్నారు. గంజాయితో పాటు కారు, మూడు సెల్‌ఫోన్లను సీజ్ చేశామని, ఇద్దరు రాజస్థాన్ వ్యాపారులతో పాటు గంజాయి అమ్మిన వ్యక్తిని కూడా అరెస్ట్ చేసామని తెలిపారు. కేసులో మరో ఇద్దరు నిందితుల పాత్ర ఉన్నట్టు తమ విచారణలో తేలిందని, వారిని కూడా తొందరలోనే అరెస్ట్ చేస్తామని అన్నారు.

ఈ వాహనం ఎవరిదో..?



గూడెంకొత్తవీధిలో ద్విచక్రవాహనం

గూడెంకొత్తవీధి: మండల కేంద్రం గూడెంకొత్తవీధిలో ద్విచక్రవాహనం ఒకటి కొద్దిరోజులుగా అనుమానాస్పద స్థితిలో ఉండిపోయింది. రెండు వారాలుగా ఇక్కడే ఉన్న ఏపీ28 సీసీ 5951 నంబరు గల ఈ వాహనాన్ని ఎవరో వదిలి వెళ్లిపోయి ఉండవచ్చని స్థానికులు భావిస్తున్నారు. దీనిపై పోలీసులు దృష్టి సారించాలని పలువురు కోరుతున్నారు.

పాడేరు ఐటీడీఏ పీవోకు అభినందనల వెల్లువ



ఐటీడీఏ పివో అభిషేక్‌కు అభినందనలు తెలుపుతున్న టీడబ్ల్యుటీ సంఘం నేతలు

సాక్షి,పాడేరు: పాడేరు ఐటీడీఏ పీవో ఇటీవల బాధ్యతలు స్వీకరించిన వి.అభిషేక్‌కు అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. శనివారం ఆయనను గిరిజన సంక్షేమ ఉపాధ్యాయ సంఘం నేతలు మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు. అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో టీడబ్ల్యూ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రేగం సూర్యనారాయణ, అసోసియేట్ అధ్యక్షుడు పలాసి కృష్ణారావు, జిల్లా ప్రధాన కార్యదర్శి నీలకంఠం, కార్యవర్గ సభ్యులు జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

ఏజెన్సీ అంతటా సెల్ సేవలు



చిలక మామిడిలో సెల్ టవర్ నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న పీవో సూరజ్‌గనోరే

రంపచోడవరం: ఈ ఏడాది ఆఖరి నాటికి ఏజెన్సీలోని అన్ని గ్రామాలకు సెల్ టవర్లు ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సూరజ్ గనోరే పేర్కొన్నారు. మండలంలోని చిలకమాడి గ్రామంలో శనివారం బీఎస్ఎన్ఎల్ సెల్ టవర్ నిర్మాణానికి ఆయన భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా పీవో మాట్లాడుతూ రంపచోడవరం ఏజెన్సీలోని ఏడు మండలాల పరిధిలోని గ్రామాల్లో 375 సెల్ టవర్ల ఏర్పాటుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామన్నారు. వీటి నిర్మాణం ఈ ఏడాది డిసెంబర్ కల్లా పూర్తి చేస్తామని పీవో పేర్కొన్నారు.

భూసార పరీక్షలతో రైతులకు ప్రయోజనం



మట్టినమూనాల సేకరణపై అవగాహన కల్పిస్తున్న చింతపల్లి శాస్త్రవేత్తలు

గూడెంకొత్త వీధి: రైతులు భూసార పరీక్షలు చేయించుకోవడం వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయని చింతపల్లి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం విస్తరణ విభాగం శాస్త్రవేత్త డాక్టర్ కదిరి మోహన్ అన్నారు. శనివారం మండలంలోని రింతాడ గ్రామంలో శాస్త్రవేత్తలు భూసార పరీక్షలు, వాటి వల్ల కలిగే ప్రయోజనాలపై రైతులకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించారు. భూసార శాస్త్రవేత్త జోగారావు మట్టి నమూనాలు సేకరించే విధానం వాటి వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. ఈకార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి మధుసూదనరావు, ఎంపీఈవోలు పాల్గొన్నారు.

సకాలంలో గర్భిణికి వైద్య సేవలు



అమ్మాజీని ఆటోలో ఆస్పత్రికి తరలిస్తున్న కుటుంబీకులు

హుకుంపేట: ప్రసవ వేదనతో బాధపడుతున్న ఓ నిండు గర్భిణిని మన్యప్రగతి చారిట్రబుల్ ట్రస్ట్ అనుబంధ శాఖ అయిన 'తల్లి బిడ్డ సురక్ష సేవ' ఆదుకుంది. సకాలంలో వైద్యం అందించి మానవత్వాన్ని చాటుకుంది. శుక్రవారం రాత్రి జరిగిన ఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని మెరక చింత పంచాయతీ కేంద్రానికి చెందిన వంతాల సుబ్బారావు భార్య అమ్మాజీకి శుక్రవారం అర్ధరాత్రి పురిటి నొప్పులు వచ్చాయి. కుటుంబ సభ్యులు 108 కు సమాచారం అందించారు. అయితే వాహనం అందుబాటులో లేకపోవడంతో భర్త సుబ్బారావు మన్య ప్రగతి చారిటబుల్ ట్రస్ట్, తల్లి బిడ్డ సురక్ష సేవా ప్రతినిధి బర్లు కొండబాబుకు ఫోన్ చేశారు. విషయం తెలుసుకున్న ట్రస్ట్ ప్రతినిధి కొండబాబు సంస్థ తరఫున ఆటో ఏర్పాటుచేసి, గర్భిణిని ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గం మధ్యలో ఆమె ఆడబిడ్డను ప్రసవించింది. దీంతో సమీపంలో ఉన్న ఉప్ప ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి వైద్య సేవలందించారు. ప్రస్తుతం తల్లి బిడ్డ క్షేమంగా ఉన్నట్లు సంస్థ ప్రతినిధి కొండబాబు తెలిపారు. మన్యప్రగతి ట్రస్ట్ సేవలను పలువురు అభినందించారు.

నేడు ఎమ్మెల్యే ధనలక్ష్మి పర్యటన

రాజవొమ్మంగి: రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి ఆదివారం చెరకుంపాలెం సచివాలయం పరిధిలోని పాత వెలగలపాలెం, కొత్తవెలగలపాలెంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొంటారని కన్వీనర్ శింగిరెడ్డి రామకృష్ణ తెలిపారు.

బాధిత కుటుంబానికి చేయూత

చింతూరు: మండలంలోని ఉలుమూరులోని అగ్ని ప్రమాద బాధిత కుటుంబానికి బీజేపీ నాయకులు దుప్పట్లు, వంట సామగ్రిని పంపిణీ చేశారు. వెంకయ్య, రమణారెడ్డి, ముత్తయ్య, నారాయణ, సీతయ్య, సీతారామయ్య పాల్గొన్నారు.

పంచాయతీ అభివృద్ధే లక్ష్యం

అనంతగిరి: టోకూరు పంచాయతీ కేంద్రంలోని శనివారం గ్రామసభ జరిగింది. కార్యక్రమంలోని సాధారణ నిధులతో తాగునీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని, చిట్టంపాడు నుంచి నందనపురం వరకు రహదారి నిర్మాణం కొరకు తీర్మాణం చేశామని సర్పంచ్ తెలిపారు. కార్యదర్శి లావణ్య, వైస్ సర్పంచ్ నర్సన్న పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

జి.మాడుగుల: మండలస్థాయి అధికారులందరూ ప్రతీ మంగళవారం అందుబాటులో ఉండాలని ఎంపీడీవో చంద్రశేఖర్‌రావు ఆదేశించారు. ఆయన శనివారం విలేకరులతో మాట్లాడుతూ గ్రామస్తులు తమ సమస్యలు, ఇబ్బందులపై వినతులు, దరఖాస్తులు అందజేయటానికి ప్రభుత్వ కార్యాలయాలకు వస్తారని, ఈ నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు అందుబాటులో ఉండి వినతులు స్వీకరించాలని సూచించారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి మండల స్థాయి అధికారులు గైర్హాజరవుతున్నట్టు గుర్తించామని తప్పనిసరిగా కార్యక్రమానికి హాజరుకావాలని లేనిపక్షంలో వారిపై చర్యలకు ఉన్నతాధికారులకు తెలియజేస్తామని హెచ్చరించారు.

వాహనాల తనిఖీ

గంగవరం: మండలంలోని అడ్డతీగల–గంగవరం రూట్‌లో ఏటిపల్లి వద్ద ఎస్‌ఐ చినబాబు ఆధ్వర్యంలో శనివారం విస్తృతంగా వాహనాల తనిఖీ చేపట్టారు. వాహన రికార్డులు, లైసెన్స్‌లు తనిఖీ చేశారు.ఎస్‌ఐ చినబాబు మాట్లాడుతూ వాహనచోదకులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, సీ–బుక్, లైసెన్స్ తదితర పత్రాలు తమ వెంట ఉంచుకోవాలని సూచించారు.

ఆరుగురు ఉపాధ్యాయుల నియామకం

రాజవొమ్మంగి: 1998 డీఎస్సీకు చెందిన ఆరుగురు అభ్యర్థులను ఎస్‌జీటీలుగా నియమిస్తు ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు అందినట్టు ఎంఈఓ తాతబ్బాయిదొర శనివారం చెప్పారు. గొబ్బిలమడుగు, అమీనాబాద్‌కాలనీ, వణకరాయి, లబ్బర్తి, తంటికొండ, కె.వెలగలపాలెం గ్రామాల్లోని పాఠశాలలకు ఉపాధ్యాయులుగా నియమించడం జరిగిందన్నారు.

గుండెపోటుతో టైలర్ మృతి

మారేడుమిల్లి : గుండెపోటుతో ఓ టైలర్ శనివారం మృతి చెందాడు. తూర్పుగోదావరి జిల్లా గోకవరానికి చెందిన జటల సుబ్బారావు (60) శనివారం వారపు సంతకు వచ్చాడు. షాపును సర్దుతుండగా గుండెపోటుతో కుప్పకూలి మృతి చెందాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సేవలు మరింత విస్తృతం

- సీఆర్‌పీఎఫ్ బెటాలియన్ కమాండెంట్ అజయ్‌కుమార్ మిశ్రా
- 160 మందికి సోలార్ లాంతర్ల పంపిణీ

పెదబయలు: మన్యంలో సీఆర్‌పీఎఫ్ పోలీసు సామాజిక సేవలు అందించి ప్రజలకు మరింతా చేరువయ్యిందని సీఆర్‌పీఎఫ్ 198 బెటాలియన్ ఇన్స్‌పెక్టర్ అజయ్ కుమార్ మిశ్రా అన్నారు.శనివారం రూడకోట పంచాయతికి చెందిన 160 మంది గిరిజనులకు సోలార్ లాంతర్లను పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ రూడకోట పరిధిలోని గిరిజన గ్రామాల్లో సివిక్ యాక్షన్ ప్రోగ్రాంలో పలు సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టామన్నారు. గిరి యువత కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అందించే ఉద్యోగ,ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఎస్‌ఐ మనోజ్‌కుమార్, మాజీ సర్పంచ్ పండా సుబ్రమణ్యం, ఏఎస్‌ఐ పోతురాజు,హెచ్‌సీ రమేష్, సీఆర్‌పీఎఫ్ పోలీసులు పాల్గొన్నారు.